విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
10-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 131

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# మాట్లాడితేనే ట్రేడ్ డీల్!

- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఆ అవకాశం ఇప్పటికీ ఉంది
- ట్రంప్‌తో చర్చించాలని సూచిస్తే గతంలో మోదీ అంగీకరించలేదు
- అప్పట్లో భారత్ చాలా అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించింది
- అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హెూవార్డ్ లుట్నిక్ స్పష్టీకరణ



న్యూయార్క్/న్యూఢిల్లీ: అమెరికా, భారత్ మధ్య అత్యంత కీలకమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ఎటూ తేలడం లేదు. ఇరుపక్షలు తరచుగా సమావేశమై చర్చిస్తున్నా అడుగు ముందుకు పడట్లేదు. కొన్ని ముఖ్యమైన అంశాలపై అమెరికా ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నా భారత్ ఒప్పుకోకపోవడంతో చర్చలు అసంపూర్తిగానే ముగుస్తున్నాయి. ఒప్పందం వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఇరుదేశాల మధ్య ట్రేడ్ డీల్ కుదరకపోవడం వెనుక గల అసలు కారణాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హెూవార్డ్ లుట్నిక్ బయటపెట్టారు.

2లో



# గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్

గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర

- మిగతా 2వ పేజీలో

# ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు

- స్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ
- సంక్రాంతి రద్దీ ఒత్తిడి తగ్గించే యత్నం
- సజావుగా వాహనాల రాకపోకలు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పోలీస్ యంత్రాంగం
- డ్రోన్ల తో నిరంతర పర్యవేక్షణ



2లో

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

అదే తన జీవిత లక్ష్యం అన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలకు శ్రీకారం

**భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాత సూర్య:** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.



# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

- 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా
- రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం
- రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి

**కాకినాడ, ప్రభాత సూర్య:** కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు  అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.



# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.



2లో

2లో



# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- ఉద్యోగులకు రూ.1.02 కోట్ల ప్రమాద బీమా అందించనున్నట్లు వెల్లడి
- ప్రభుత్వం నిర్ణయంతో 5.14 లక్షల మంది ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం
- సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఇప్పటికే రూ.1 కోటికి పైగా బీమా



# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం


- ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్

**కోల్‌కతా, ప్రభాత సూర్య:** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది.

2లో

# జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం
- యధావిధిగా ఫిబ్రవరి1ననే బడ్జెట్ ప్రసంగం



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.

2లో

# ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు

**నల్లగొండ, ప్రభాత సూర్య:** సంక్రాంతి సమీపిస్తున్న వేళ విజయవాడకు, ఇటు హైదరాబాద్‌కు రద్దీ పెరిగే అవకాశాలు ఉండడంతో అధికారులు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మీదుగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు భారీ సంఖ్యలో వాహనాలు వెళ్లే అవకాశం ఉంది. టోల్ గేట్లు, జాతీయ రహదారిపై వంతెనల నిర్మాణం తదితరాలతో ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలను రూపొందించారు. హైదరాబాద్ నుంచి గుంటూరు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద నల్గొండ, మిర్యాలగూడ, పిగుడురాళ్ల మీదుగా దారి మళ్లిస్తారు. రాజమండ్రి–విశాఖపట్నం: నకిరేకల్ మీదుగా అర్వపల్లి, మరిపెడ బంగ్లా, ఖమ్మం మీదుగా మళ్లిస్తారు. అక్కడ సమస్య ఉంటే టేకుమట్ల నుంచి ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాజమండ్రి వైపునకు పంపిస్తారు. హైదరాబాద్–విజయవాడ: టేకుమట్ల డైవర్షన్‌ను ఎత్తివేయనున్నారు. టేకుమట్ల నుంచి ఖమ్మం జాతీయ రహదారికి వెళ్లి యూ టర్న్ తీసుకొని తిరిగి సూర్యాపేట వైపునకు రావల్సి ఉండగా.. జాతీయ రహదారిపై సరాసరి వాహనాలు వచ్చే విధంగా తాత్కాలిక రహదారిని నిర్మించారు. ఖమ్మం–హైదరాబాద్: రాయినిగూడెం వైపునకు వచ్చి యూటర్న్ తీసుకోవల్సి ఉండగా.. చివ్వెంల, ఐలాపురం వద్ద దారి మళ్లించి సూర్యాపేట మీదుగా సరాసరి హైదరాబాద్ వెళ్లే విధంగా ప్రణాళికలను రూపొందించారు. సూర్యాపేట జిల్లా పోలీసులు ఈ ఏడాది జాతీయ రహదారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయనున్నారు. ఎక్కడైనా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతే..వెంటనే తగిన చర్యలు చేపడతారు. సూర్యాపేట గ్రామీణం, సూర్యాపేట, మునగాల, కోదాడ, కోదాడ గ్రామీణ సీఐల ఆధ్వర్యంలో పండగకు ముందు, ఆ తర్వాత ఐదేసి రోజులు సిబ్బంది నిరంతరం ట్రాఫిక్‌ను పర్యవేక్షించనున్నారు. క్రేన్లు, అంబులెన్సులు, టోయింగ్ వాహనాలను సిద్ధం చేశారు. నాలుగు హైవే పెట్రోలింగ్ వాహనాలు గస్తీ కొనసాగనుంది. జిల్లా వ్యాప్తంగా 24 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. వీటితోపాటు ప్రమాదకర క్రాసింగ్‌ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీసీ టీవీ కెమెరాలను, సైన్ బోర్డులు, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సర్కారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుకను ప్రకటించింది. ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ.1.02 కోట్ల ప్రమాద బీమాను అందించనున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని 5.14 లక్షల మంది ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. ఇదివరకే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్‌కో ఉద్యోగులకు రూ.1 కోటికి పైగా బీమా అందుతోంది. సింగరేణిలో 38 వేల మంది, విద్యుత్ సంస్థల్లో 71 వేల మందికి పైగా ఉద్యోగులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రమాద బీమాను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాద బీమా అమలు కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రముఖ బ్యాంకర్లతో చర్చలు జరిపారు. ఉద్యోగుల సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చే ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులేనని ఆయన పేర్కొన్నారు.

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు.

# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లాడాలి కానీ వారి భూములు గుంజుకుంటున్న తమ ప్రభుత్వంపై స్పందించకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు.

# జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్జడెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడింది. దీంతో ఆదివారమైఆ బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.

# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి – మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22–ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి – మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు. కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము



సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది



మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# మాట్లాడితేనే ట్రేడ్ డీల్!

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడకపోవడం వల్లనే ఒప్పందం కుదరడం లేదని తేల్చిచెప్పారు. లుట్నిక్ గురువారం 'ఆల్‌--ఇన్ పాడ్‌కాస్ట్'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. మోదీ నేరుగా ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడితే ఒప్పందం త్వరగా కుదురుతుందని, ఆ అవకాశం ఇప్పటికీ ఉందని స్పష్టంచేశారు. "ఇండియా గురించి మీకొక సంగతి చెప్పాలి. మేము మొదట యూకేతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. రెండు శుక్రవారాల్లోగా తుది నిర్ణయానికి రావాలని సూచించగా, యూకే అందుకు అంగీకరించింది. ఎందుకంటే గడువు దాటితే స్టేషన్‌ను వదిలేసి రైలు మరో దేశానికి వెళ్లిపోతుందని చెప్పాం. అనుకున్నట్లుగానే గడువులోగా యూకేతో ఒప్పందం కుదిరింది. బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్.. ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడిన తర్వాత డీల్ పట్టాలకెక్కింది. మా అధ్యక్షుడు ట్రంప్ నిచ్చెన మెట్ల తరహాలో ఒక దేశం తర్వాత మరో దేశంతో ఒప్పందానికి వస్తున్నారు. తొలుత వచ్చినవారికే తొలి ప్రాధాన్యత దక్కుతుంది. అందరికంటే ముందు వచ్చినవారితోనే గొప్ప డీల్ కుదురుతుంది. రెండో మెట్టుపై ఉంటే బెస్టు డీల్ ఉండదు. యూకే తర్వాత ఒప్పందం ఎవరితో ఉంటుందని ట్రంప్‌ను చాలామంది అడిగారు. ఆయన కొన్ని పేర్లు చెప్పారు. ఇండియా పేరును రెండుసార్లు బహిరంగంగా ప్రస్తావించారు. అనంతరం మేము ఇండియా ప్రతినిధులతో మాట్లాడాం. మీకు మూడు శుక్రవారాల దాకా గడువు ఉందని చెప్పాం. గడువులోగా ఏదో ఒకటి తేల్చాల్సిన బాధ్యత ఇండియాపైనే ఉండగా, వారు స్పందించలేదు. ట్రేడ్ డీల్‌పై చాలాదేశాలతో నేను ప్రత్యక్షంగా చర్చించా. కానీ, ఇది అచ్చంగా ట్రంప్ డీల్. నిర్ణయం తీసుకోవాల్సింది ఆయనే కదా! అందుకే ట్రంప్‌తో నేరుగా మాట్లాడాలని ఇండియా ప్రతినిధులకు సూచించా. మోదీతో మాట్లాడించాలని చెప్పా. ఎందుకో తెలియదుగానీ ఈ విషయంలో భారత్ చాలా అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించింది. ట్రంప్‌తో మోదీ మాట్లాడలేదు. మూడు శుక్రవారాలు ముగిశాక ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, వియత్నాంతో వాణిజ్య ఒప్పందాలను ప్రకటించాం" అని లుట్నిక్ తెలియజేశారు. "ఇతర దేశాల కంటే ముందే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరుతుందని మేము భావించాం. అలా జరగకపోవడంతో ఇంతకముందు అంగీకరించిన ఒప్పందాన్ని వెనక్కి తీసుకున్నాం. దానిపై ఇప్పుడు ఆలోచించడం లేదు. మరోవైపు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. డీల్‌కు సిద్ధంగా ఉన్నట్లు భారత్ మాకు తెలియజేసింది. మూడు వారాల క్రితమే వెళ్లిపోయిన రైలు కోసం ఎదురు చూస్తారా? అని భారత్‌ను ప్రశ్నించా. కొన్నిసార్లు డోలాయమాన పరిస్థితి ఉండొచ్చు. ఊగుడు బల్లపై భారత్ ఇప్పుడు రాంగ్‌సైడ్‌లో ఉంది. ఇతర దేశాలు మాతో ఇప్పందాలకు ముందుకొస్తున్నాయి. త్వరగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. భారత్ ఇప్పుడిప్పుడే దారిలోకి వస్తున్నట్లు కనిపిస్తోంది. యూకే తర్వాత ఇండియాతోనే ఒప్పందం చేసుకోవాలని నేను ఆశించా. ఆ దిశగానే చర్చలు నిర్వహించా. త్వరలోనే భారత్ నిర్ణయం తీసుకుంటుందన్న విశ్వాసం ఉంది. ప్రతి దేశానికీ అంతర్గతంగా ప్రతికూల రాజకీయ పరిస్థితులు ఉంటాయి. వాటిని అధిగమించాల్సి ఉంటుంది. విదేశాలతో ఒప్పందాలకు పార్లమెంట్ ఆమోదం పొందడం సంక్లిష్టమైన విషయం" అని లుట్నిక్ తేల్చిచెప్పారు.

# గ్రీన్ గ్రోవ్‌లో సంక్రాంతి సందడి



**చౌటుప్పల్.జనవరి 09. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో పలు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల ఆవరణమంతా చక్కటి రంగవల్లులతో విద్యార్థులు తీర్చిదిద్దారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా బొమ్మల కొలువు, రకరకాల పిండి వంటల ప్రదర్శన, చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వారి వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఎరుకల సాని వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని అందరికీ ఎరుక చెబుతానని హడావిడి చేసింది. పాఠశాల ముందు మైదానంలో పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి భోగి మంటలు వెలిగించారు. పాలకడవల్లో పాలను పొంగించారు. విద్యార్థులంతా భోగిమంటల చుట్టూ కోలాటాలాడుతూ ఆనందపరిచారు. రంగురంగుల గాలిపటాలతో అంబరమంతా నింపివేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు చక్కని నృత్యాలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రశస్తిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బచ్పన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**చౌటుప్పల్.జనవరి 09. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను పాఠశాల కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని పండుగకు మరింత శోభను చేకూర్చారు. విద్యార్థులకు రంగురంగుల ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. భోగి మంటలు, హరిదాసు పాటలు, గంగిరెద్దు నృత్యాలు అలరించాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో పిండివంటలను చేశారు. విద్యార్థులకు భోగి పండ్లు పోశారు. సంక్రాంతి ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువల ప్రశస్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడు తూ..సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. రంగవల్లుల వంటి పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపయోగపడతాయన్నా రు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ బాచుపల్లి పాఠశాల కరస్పాండెంట్ సామాయాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు హిమబిందు రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నస్తీపూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి గాలిపటాలు ఎగురవేశారు. అదేవిధంగా భోగి మంటలు వెలిగించి, విద్యార్థులతో కోలాటం వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ప్రమీల సాయిలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. పండగ సెలవులలో విద్యార్థులు గాలి పటాలు ఎగురవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించింది కావున ఎవరు కూడా చైనా మాంజా వాడకూడదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మహేందర్, ప్రధానోపాధ్యాయుడు లోక్ నాథ్, ఉపాధ్యాయుడు నరేష్, వాలంటీర్ ప్రవళిక, వార్డు సభ్యులు శంకర్, ఎల్లమ్మ, దశరథ, మౌనిక, మమత, కళ్యాణ్ రాజ్, రేనా, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.




# AIJACTO పిలుపు మేరకు నల్ల బ్యాడ్జ్ లతో నిరసన

**మర్రిగూడ జనవరి 9 ప్రభాత సూర్య:** ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు మర్రిగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుదాబక్ష పల్లి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, మర్రి గూడ మండల బండారు గోవర్ధన్ గార్లు మాట్లాడుతూ 23 ఆగస్టు 2010 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులందరికి టెట్ అర్హత పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు జె.రామతులసి , పాఠశాల ఉపాధ్యా యులు, సరళ, పద్మావతి , కె .వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పి.చిన్న జంగయ్య,, రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డిపల్లి పాఠశాలలో మిన్నంటిన సంక్రాంతి సంబురాలు ?





**మర్రిగూడ జనవరి 9 ప్రభాత సూర్య:** ప్రాథమికోన్నత పాఠశాల రాంరెడ్డి పల్లి లో ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. శనివారం నుండి వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు రావడం తో ముందస్తు గా సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిను లు రంగు రంగుల ముగ్గుల తో పాఠశాల ముంగిళ్లను వర్ణాశోభితం చేసారు. 1వ తరగతి చిన్నారి ఐతగోని జెస్సిక హరిదాసు వేశాధారణ లో చూపరులను మంత్రాముగ్దులను చేసింది. అనంతరం విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ బాడిగ అంజయ్య, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# దౌల్తాబాద్ పత్తంగుల దుకాణాలలో పోలీసుల దాడులు

## చైనా మాంజా విక్రయిస్తున్న దుకాణా దారునిపై కేసు నమోదు.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలో శుక్రవారం పతంగుల దుకాణాలపై హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి దాడులు నిర్వహించారు. చైనా మాంజా విక్రయిస్తున్నారన్న విశ్వాసనీయ సమాచారంతో పలు పతంగుల దుకాణాలపై దాడులు చేసి, సోదాలు చేయగా చైనా మాంజా విక్రయిస్తున్న దుకాణాదారుడు మహమ్మద్ వాజిద్ అలీ పై కేసు నమోదు చేసి చైనా మాంజా ను స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఈ సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చైనా మాంజా ను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. అయినా కూడా దుకాణాదారులు అక్రమంగా చైనా మాంజా విక్రయిస్తున్నారని ,వారి దుకాణాలను గుర్తించి దుకాణదారుడు మహమ్మద్ వాజిద్ అలీ పై కేసు నమోదు చేసి చైనా మాంజా ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సే శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చైనా మాంజా విక్రయాలను మానుకోవాలన్నారు. చైనా మాంజా వాడడం వల్ల ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు పక్షులు గాయపడుతున్నాయన్నారు. కావున చైనా మాంజా విక్రయించిన, కొన్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఒకసారి అవకాశం ఇవ్వండి రిజర్వేషన్ కలిసొస్తే జడ్పీటీసీ గా పోటీ చేస్తా: పూల వ్యాపారి రమేష్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి09:** రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసొస్తే జడ్పీటీసీ బరిలో ఉంటానని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ప్రముఖ పూల వ్యాపారి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ త్వరలో రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసొస్తే తాను జడ్పీటీసీ గా పోటీచేస్తానని తెలిపారు. గత 40 సంవత్సరాల క్రితం తన నాన్న పూల వ్యాపారి గా జీవితం మొదలుపెట్టి గ్రామంలో తలలో నాలుకలా ఉండేవాడని, ఆయన మరణాంతరం తాను అదేవృతిని కొనసాగిస్తూ గ్రామంలో అందరితో సత్సంబంధాలు పెంచుకున్నాను అన్నాడు. అదేవిధంగా దౌల్తాబాద్ పట్టణం హత్నూర మండలంలోనే పెద్ద గ్రామం కావున మండల ప్రజలతో కలిసి సత్సంబంధాలు కొనసాగిస్తున్నానని అన్నారు. పూల వ్యాపారి గా మార్కెట్లో ఉన్న అందరితో కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్నానని అందుకే తనంటే మండలంలోని ప్రజలు చాలామంది తనను తన కుటుంబంలో ఒకరిగా గుర్తిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక పూల వ్యాపారి గా మండలంలోని అన్ని గ్రామాలతో సంబంధాలు ఉన్న వ్యక్తిగా ఈ ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. అందుకే హత్నూర మండలంలోని ప్రజలు తనను ఆదరించగలరని మనవి చేస్తూ రిజర్వేషన్ కలిసొచ్చి జెడ్పీటీసీ గా గెలిపిస్తే హత్నూర మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ట్రినిటీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**చౌటుప్పల్.జనవరి 09. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల ప్రశస్తాన్ని విద్యార్థులకు తెలియజేయుటకై నృత్య ప్రదర్శన, నాటకాలతో హరిదాసు గొబ్బెమ్మలు, ముగ్గులు, జంతువుల ప్రదర్శన, బొమ్మల కొలువు, గోదాదేవి కళ్యాణం ,అష్టలక్ష్ముల వేషధారణ, పంట పొలాల ప్రదర్శన, నాట్లు వేయుట ,పొలం దున్నుట , కలుపుతీయుట, ధాన్యం కోయుట, పంటనూర్పిడి చేయుట, తూర్పాల పట్టుట, రోకళ్లతో ధాన్యం దంచి వేరు చేయుట వంటి ఇత్యాది ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. శిశుతరగతుల విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఫల, ధాన్య, పుష్పాలతో ,భోగి పండ్లు పోయుట ,భోగిమంటలను వెలిగించుట కార్యక్రమా లను విద్యార్థినీ విద్యార్థులతో నిర్వర్తించి కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబి కృష్ణారావు, సమన్వయకర్తలు శివరాణి, మాలిక్, శ్రీవాణి ,శ్రీదేవి స్వప్ననీరజ మంజుల, జ్యోతి కొండమ్మ ,లక్ష్మిప్రియ, ప్రీతి లోవకుమారి అంజలి, సుమలత ,చందన, స్వరూప ,భార్గవి, ఉపాధ్యాయు ని ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్‌తో ఖమ్మం వాసి ప్రాణాలను కాపాడాం

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మహిళ మెదడు సమస్యతో బాధపడుతూ ఉండగా ఆమె కుటుంబ సభ్యులు తమ మలక్ పేట లోని యశోద హాస్పిటల్ కు తీసుకురావడం జరిగిందని తక్షణమే స్పందించి బ్రెయిన్ అన్యురిజం. స్టెంటింగ్ ద్వారా ఆ మహిళ ప్రాణాలను కాపాడామని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్ కుమార్ డాక్టర్ హరి కిషోర్ లు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు 2025 నవంబర్ 7వ తేదీన హాస్పిటల్ కు రావడం జరిగిందని వెంటనే ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించి ఆమె మెదడులో సిరిబ్రల్ అంజియొగ్రామ్ లో ఎడమవైపు సెగ్మెంట్లో చిన్న పరిమాణం విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం సమస్య ఉన్నట్లు నిర్ధారణ జరగగా వెంటనే ఆమె మెదడుకు శస్త్రచికిత్స నిర్వహించి ఆమె ప్రాణాలను కాపాడామని వారు పేర్కొన్నారు.తమ హాస్పిటల్ లో ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మౌలిక సదుపాయాలు న్యూరో ఇమేజింగ్ సాంకేతికత బృందాలు 24శ 7 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయాన్ష్ మొదటి జన్మదిన వేడుకలు- పాల్గొన్న విడియాల వెంకటేశ్వర్లు రాణి



**నల్గొండ -ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియంలో శుక్రవారం తల్లిదండ్రులు ఏర్పాటుచేసిన విడియాల మహేష్, కావ్య ఆధ్వర్యంలో ఆయాన్ష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తాతా నానమ్మలు విడియాల వెంకటేశ్వర్లు రాణి, మిట్టపల్లి వెంకటేశ్వర్లు పుష్పలత తాత అమ్మమ్మలు హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయాన్ష్ మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు చాలా సంతోషదాయకంగా ఉందని కోటి కాంతులు చిరునవ్వులతో, భగవంతుడు ఆయాన్ష్ కు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అనంతరం ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం...

శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి..
త్వరగా పనులు పూర్తి చేయండి...

మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి...

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీ లో ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన శిలాపలకానికి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వినూత్న నిరసన తెలియచేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత అని,శిలాపలకశీ పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం అని,పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం...అని ఎమ్మెల్యే గారు ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..అని,శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి... అని,ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే నీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,చందర్ రావు, ప్రమోద్,అనంత రెడ్డి,మల్లేష్,ఎం.డి ఫయస్,శభనా,సునీత తదితరులు పాల్గొన్నారు.







# రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలక వర్గానికి ఘన సన్మానం..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి09:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరై మాట్లాడారు.విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి పాఠశాలకు తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.పాట శాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.అనంతరం సర్పంచి పద్మావతి అశోక్ గౌడ్ మాట్లాడుతూ పాట శాలలో ఎలాంటి అభివృద్ధి కావాలన్న అందుబాటులో ఉండి పాటశాల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పల్లి గ్రామ సర్పంచి పద్మావతి అశోక్,గ్రామ కార్యదర్శి రమేష్ గౌడ్,ఉపాధ్యాయులు రామ కృష్ణ,శ్రీనివాస్ గౌడ్,శేఖర్,అనురాధ, శ్వేత,రాధిక,వాణి,గ్రామ పాలకవర్గం పాల్గొన్నారు.

## ఖమ్మం లో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు




అంధులకు అండగా మేము ఉంటాం: డా.విజేత వేల్పుల

జిల్లా సంక్షమ అధికారిణి



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** 217 వ లూయిస్ బ్రెయిలీ జన్మ దినోత్సవము సందర్భంగా స్థానిక 23వ డివిజన్ పార్కు నందు డాక్టర్ వేల్పుల విజేత జిల్లా సంక్షమ అధికారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో అన్ని శాఖలకు సంబంధించిన ఖాళీలు సేకరించి అంధులకు కేటాయించిన బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని గత రెండు సంవత్సరాల నుండి అంధులకు ల్యాప్ టాప్ లు మంజూరు కావడం లేదని వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తామని మరియు అంధ విద్యార్థుల కోసం ఖమ్మంలో అంధుల పాఠశాల త్వరలోనే జిల్లా మంత్రి ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమమునకు 23వ డివిజన్ కార్పొరేటర్ మక్బూల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారు ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని లూయిస్ బ్రెయిలీ విగ్రహము తన డివిజన్లో ఉండటము తనకు గొప్ప వరమని తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షమ అధికారి అంధ విద్యార్థులకు జిప్ ఫైల్ ప్యాడ్స్ మరియు అందుల చేతి కర్రలు అందజేసినారు.ఈ కార్యక్రమంలో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి దండలు వేసి ఘనంగా సత్కరించినారు. దాదాపు (50) మంది అందులు పాల్గొన్నారు.వారికి భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమం లో అర్బన్ సిడిపిఓ వీరభద్రమ్మ జిల్లా అంధుల ప్రెసిడెంట్ వీరబాబు కార్యదర్శి ధర్మసాయి అంధ ఉద్యోగుల జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసు సంక్షమ కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్ వేణుగోపాల్ చారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల సంక్షమమే మోదీ సర్కార్ ధ్యేయం

గ్రామీణ ఉపాధికి మోదీ సరికొత్త భరోసా!

**మోత్కూరు, జనవరి 09( ప్రభాత సూర్య):** పేదల సంక్షమానికే వీబీ–జి రామ్ జీ పథకం బీజేపీ మోత్కూరు మండలపార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే పేదలకు ఉపాధి కల్పించటం, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా జీ రామ్ జీ అనే కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన పథకానికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ప్రతిపక్షలు అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ పథకం అమలైతే కాంగ్రెస్ పార్టీ పని అయిపోతుందని గ్రహించి తప్పుడు ప్రచారం మొదలు పెట్టారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చలేదని, కొత్త పథకాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్రమే ఇస్తోందని 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయన్నారు. ఈ పథకంతో పేదలకు మరింత లాభం చేకూరే విధంగా ఉండాలనే మోదీ కొత్త పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతిపక్షల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు.



## విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు లు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్



**ఆలేరు, జనవరి 09( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి ఆలేరు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం లో భాగంగా శుక్రవారం పోస్ట్ ఆఫీస్ దగ్గర కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ హాజరై విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ అధ్యక్షుడు నందగంగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ, కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్,మాజీ టౌన్ అధ్యక్షుడు బడుగు జాంగిర్, సీనియర్ నాయకులు, ఎలగందుల సురేష్, పస్తమాంజనేయులు, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందేల సుభాష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, బూత్ అధ్యక్షుడు గుర్రం నరసింహులు, నాయకులు ఐ లీ సందీప్ సందీప్పా పసికంటి సంపత్, పేరపు ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 09( ప్రభాత సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు కడారి మహేష్ 40,000, బచ్చినగోని సుధీర్ కుమార్ 26,000, బద్దం రాజు 24,000, చిలువేరు శంకర్60,000, గవ్వల పరమేష్ 60,000, మేకల శంకరయ్య 12,500, పల్లె మారయ్య 21500 లకు చెక్కులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముందుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, ఎండి యూసఫ్ ఖాన్, ఉప్పరగొని యాదయ్య, భూపని బలరాం, పున్నశీ యాదగిరి, గునిగంటి రాజు గౌడ్, సాదిక్, నిజాముద్దీన్, ఉప్పల లలిత, గుండె అండాలు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ కొమ్ము సంపత్ కుమార్ కు సత్కారం



**అనంతపురం, జనవరి 09(ప్రభాత సూర్య):** ఏపీ ఎస్పీడీసీఎల్ రాయలసీమ జోనల్ తొమ్మిది జిల్లాలు కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమించబడిన కొమ్ము సంపత్ కుమార్ ని ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముకుందాపురం రవిరాజా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. దళిత ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు. చిన్న ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పాలచర్ల ముత్యాలు. టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి. బంగి ఓబుళపతి ఆంధ్ర ప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు. బండారు చంద్రశేఖర్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతపురం జిల్లా. పెద్దరాజు. గోపాల్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర ప్రతిభకు వేదికగా జాస్ టాలెంటో ఫియెస్టా

## ముఖ్య అతిథిగా గ్రంధాల చైర్మన్ అవెజ్.. ధన్యవాదాలు తెలిపిన ప్రెసిడెన్సీ గ్రూప్స్ ఆఫ్ చైర్పర్సన్ తీగల జయలక్ష్మ






**భువనగిరి, జనవరి09(ప్రభాత సూర్య):** ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బచ్పాన్ స్కూల్, అకాడెమిక్ హైట్స్ స్కూల్, హ్యాపీ మెడోస్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన "జాస్ టాలెంటో ఫీస్టా 2026" ప్రతిభా ప్రదర్శన కార్యక్రమం 8,9లో సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి తనలోని ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించుకునే ఒక స్వేచ్ఛాయుత వేదికగా రూపొందించబడింది. విద్యార్థులు తమ సంవాద నైపుణ్యాలు, అకాడెమిక్ పరిజ్ఞానం, సృజనాత్మకత, గణిత, తార్కిక ఆలోచనా శక్తి, ప్రజెంటేషన్ స్కిల్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, నృత్యం మరియు సంగీతం, సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ తయారీ, నాటక ప్రదర్శనలు, తెలుగు--హిందీ--ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, జనరల్ నాలెడ్జ్, కోడింగ్, టెక్నికల్ స్కిల్స్ వంటి విభిన్న అంశాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్. అవెజ్ చిస్తి, డిడ్డి బాలాజీ, హాజరై తిలకించారు,విద్యార్థుల ప్రతిభ చూసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలలోనే కాకుండా అన్ని కోణాలలో సమగ్రంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే తమ సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటి ఆధునిక నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నామని, అలాగే గణిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్, బేసిక్ మ్యాథ్స్ శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. పోటీ ప్రపంచానికి విద్యార్థులు సిద్ధంగా ఉండేందుకు మ్యాథ్స్ మరియు సైన్స్ ఫౌండేషన్ కోర్సులు, భద్రత కోసం కరాటే శిక్షణ, ఆరోగ్యానికి క్రీడలు, మానసిక ఉల్లాసం, సృజనాత్మకత కోసం నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలను కూడా భాగంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని జాస్ టాలెంటో ఫియెస్టాను విజయవంతం చేశారు. ఈ ఉత్సవం ప్రతి పిల్లవాడు ప్రత్యేకమైనవాడే అన్న భావనను సమాజానికి చాటిన ఒక విద్యా ఉత్సవంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# సర్వేలు పాఠశాలలో 'నమూనా ఎన్నికలు'.. విద్యార్థుల సందడి!

## నిజమైన ఎన్నికలను తలపించిన పోలింగ్ ప్రక్రియ

## రిటర్నింగ్ అధికారిగా, పోలీసులుగా విద్యార్థుల విధులు

రెండు ఓట్ల స్వల్ప మెజారిటీతో జయశంకర్ విజయం




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 09(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేలు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అధికారులుగా మారిన విద్యార్థులు ఈ ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే అధికారులుగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకున్నారు. రిటర్నింగ్ అధికారిగా నిహారిక, ప్రిసైడింగ్ అధికారిగా దీపిక, కౌంటింగ్ సూపర్వైజర్ గా సత్యశివ బాధ్యతలు నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం విద్యార్థులు మహాలక్ష్మ (సిఐ), వరుణ్ (ఎస్ ఐ) నేతృత్వంలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహించి నిజమైన పోలింగ్ కేంద్రాన్ని తలపించేలా చేశారు. ఉత్కంఠభరిత ఫలితాలు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడిన ఈ ఎన్నికల్లో పదవ తరగతి విద్యార్థి జయశంకర్, తన సమీప అభ్యర్థి ఎనిమిదవ తరగతి విద్యార్థిని సాఫాపై రెండు ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. కౌంటింగ్ సమయంలో విద్యార్థుల మధ్య ఉత్కంఠ నెలకొంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు రేపటి పౌరులని, వారికి ప్రజాస్వామ్య ప్రక్రియపై, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలీల, రామకృష్ణ, శ్రీనివాస, రమేష్, శ్రీనివాసులు, చలపతి రెడ్డి, శ్రీనివాస్, వనజ, లక్ష్మ, మధు తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడి ఇంటికి వైద్య సిబ్బంది..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలో బుధవారం వీధి కుక్కల దాడిలో రెండున్నర సంవత్సరాల బాలుడు అబూ బాకర్ గాయాలపాలైన విషయం పాఠకులకు తెలిసిందే.కాగ జరిగిన సంఘటన తెలుసుకోవాల్సిందిగా జిల్లా వైద్యాధికారి డి ఎం హెచ్ వో వసంత్ రావు ఆదేశాలమేరకు శుక్రవారం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ రామా మణి మరియు తన సిబ్బందితో కలిసి బాధిత బాలుడి ఇంటికి వెళ్లి బాలుడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలో కుక్క కాటు కేసులు ఎక్కువవుతున్నాయని ,వాటిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ ,ఉప సర్పంచి శేఖర్ గౌడ్ లకు వినతి పత్రం అందజేసామన్నారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 09:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య కంది లోని సంగారెడ్డి సెంట్రల్ జైలును ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జైలులోని బెరక్కులు, ఖైదీల గదులు, వంటగది, బాత్రూంలు, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్నసదుపాయాలు, భోజన నాణ్యత, ఆరోగ్య సౌకర్యాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.అన్ని బెరక్కులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఖైదీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచించారు. అలాగే ఖైదీలకు సమయానికి బెయిల్స్, ములాఖత్ సదుపాయాలు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకున్నారు.ఖైదీల కేసుల పరిష్కారానికి ఉచిత న్యాయ సేవలు అందించేందుకు అవసరమైతే లీగల్ ఎయిడ్ ద్వారా ఉచిత న్యాయవాదులను నియమిస్తామని ఖైదీలకు తెలియజేశారు. జైల్లో నిర్వహిస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను కూడా పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించడంతో పాటు, వాడే కూరగాయలు, బియ్యం, ఇతర సరుకుల నిల్వ గదులను కూడా తనిఖీ చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు జైలు సూపరింటెండెంట్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంక్రాంతి సంబరాలు

గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి. 9:గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంక్రాంతి సంబరాలు వినూత్నంగా జరిగాయి విద్యార్థులు సంక్రాంతి ముగ్గులలో సైన్స్ చిత్రాలు మరియు వాటి భాగాలను ముగ్గులతో చూపించడం జరిగింది ఈ.కార్యక్రమంలో.ప్రధానోపాధ్యాయులు ఆర్.బి రాములు మరియు ఉపాధ్యాయుని.ఉపాధ్యాయులు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గులలోనే వినూత్న ప్రదర్శన చేసి ముగ్గులలో సైన్స్ చిత్రాలు వాటి భాగాలు గీసి అలాగే సంక్రాంతి ముగ్గులు అని వేసిన విద్యార్థినిలను అభినందించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు




లింగయ్య దేవదాసు వాచస్పతి చారి మల్లయ్య జేబుని స బేగం మల్లేష్ పరమేష్ సుమ మరియు విద్యార్థిని విద్యార్థులు తదిపర్లు.పాల్గొన్నారు



## సాయి హర్ష బిల్డర్స్ నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ ల ను అవస్కరించిన పిఎసి చైర్మన్ అరికెపూడి....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేర్లింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్ ల ను శుక్రవారం శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ రమేష్ యాదవ్ కృష్ణ యాదవ్ యాదిరెడ్డి అవధిష్ నారాయణ హనుమంత రెడ్డి మల్లేష్ యాదవ్ టి వెంకటేష్ ఆంజనేయులు రేపల్లె అశోక్ జైపాల్ రెడ్డి నరసింహారెడ్డి సందీప్ పుండరీకం సన్నీ యాదవ్ వీరన్న పగిడి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డీ.జీ. స్కూల్లో సంక్రాంతి సంబరాలు...

ముగ్గుల ముచ్చట్లు...






**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్‌లో ని, ఎస్ఆర్ డిజి పాఠశాలల్లో శు క్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో తీర్చిదిద్ది తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతు ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ నేపథ్యనికి తగ్గట్టుగా పాఠశాల అంతటా మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అందరూ కలిసి సంప్రదాయ రీతిలో పొంగలి వండి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో డి. జి.ఎం అరుణ , సుచరిత జానల్ ఇంచర్జ్, అర్చన ప్రిన్సిపాల్, గ్రామ్ ఎ.జి.ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 09( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సన్మానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి ఈ కార్యక్రమంలో పున్నశీ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ బీసీ రాజ్యాధికారమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం: కటకం నర్సింగ్ రావు






**యాదగిరిగుట్ట, జనవరి 09(ప్రభాత సూర్య):** మన ఆలోచన సాధన సమితి (మాస్) కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పద్మశాలి భవన్ లో జరిగిన రెండు రోజుల సంఘటనా శక్తి నిర్మాణ శిక్షణా శిబిరంలో రెండో రోజు కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7:00 గంటల వరకు యోగా శిక్షణ, 9 గంటలకు బీసీలాలో చైతన్యం, ఐక్యత కోసం 3కి మీ వరకు యాదగిరిగుట్ట లో పాదయాత్ర నిర్వహించడం, తరువాత జరిగిన కాలంశం ప్రకారం ముఖ్య వక్తలు, ముఖ్య అతిథులుగా గోప అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, కత్తి వెంకట స్వామి, బీసీ పొలిటికల్ చైర్మన్ బాలాగోని బాలరాజ్ గౌడ్, అశోక్ గౌడ్ సార్, బీసీ ఉద్యమకారులు దాసు సురేష్, వద్దాణం శ్రీనివాస్, ఇసిఐఎల్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, బీసీ సంఘం జాతీయ నాయకులు గుజ్జ కృష్ణ నేత, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీరుదొడ్డి శివానంద్, నల్ల అరుణ నేత, అయిలి వెంకన్న గౌడ్, కాసార్ల యాంకమ్మ, నాంపల్లి శంకర్, అంబాలా నారాయణ గౌడ్, భైరు శేఖర్ గంగపుత్ర, సర్ల లోకేష్, విజయ్ కుమార్ గౌడ్, దుర్గయ్య గౌడ్, జంపాల నాయి, సామల యాదగిరి, గుడిసె ప్రభు గంగపుత్ర,పెంటం ప్రసాద్ గంగపుత్ర మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు సంఘటన శక్తి నిర్మాణ శిక్షణ శిబిరం ప్రాముఖ్యతను వివరించారు. బీసీ వర్గాల ఐక్యత, సామాజిక చైతన్యం, రాజకీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. బీసీ ఉద్యమాల చరిత్రను, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను, భవిష్యత్ కార్యాచరణను వివరంగా చర్చించారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని, యువత ఇందులో ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ శిక్షణా శిబిరం బీసీ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని, భవిష్యత్‌లో మరింత బలమైన ఉద్యమాలకు పునాది వేసి,నాయకత్వం వహించబోయేది, రాజ్యాధికారం సాధించగలిగేది కూడా మన ఆలోచన సాధన సమితి మాత్రమే అవుతుందని వక్తలు కొనియాడారు. తెలంగాణలో ఇప్పటి వరకూ నక్సల్ బరి ఉద్యమం,సాయుధ రైతాంగ పోరాటం , తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమం జరిగాయి. కానీ బీసీలకు పాక్షక ప్రయోజనాలు కలిగాయి కానీ, శాశ్వత ప్రయోజనాలు కలగలేదు. పోరాటం మనం చేస్తే,ప్రాణాలు అర్పిస్తే రాజ్యం మాత్రం దోపిడి కులాలు అంటి పెట్టుకుని బీసీలను కేవలం పాలితులుగా, సేవకులుగా, కార్యకర్తలుగా చేసి రాజ్యం మాత్రం గుప్పిట పెట్టుకుని,బీసీలు ఎన్ని ఉద్యమాలు చేసినా,ఎంతో మంది అమరులైనా బీసీ లకు జరిగింది, ఒరిగింది ఏమీ లేదని,ఇక జరగాల్సింది బీసీ రాజకీయ ఉద్యమమే అని వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణా శిబిరాల ద్వారా నాయకుల సైన్యాన్ని తయారు చేస్తున్న కటకం నర్సింగ్ రావు ని, వారికి సహకరిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, పూస నర్సింహా బెస్త, సలహా మండలి సభ్యులు తడక యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, పంతంగి విట్టలయ్య గౌడ్, అధికార ప్రతినిధులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర,ఆవుల వెంకట్ యాదవ్, గోపి రజక, సంగెం రమేశ్వర్ నేత, కోరంగి దుర్గా రాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు, గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు పెద్దపురా బ్రహ్మయ్య రజక, కొంపోజు నరహరి చారి, జక్కుల బాలరాజు యాదవ్, నక్క కాశినాథ్, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, పవన్ కుమార్, మరోజు రాజు చారి, నిమ్మల సత్యం, పెండం లక్ష్మణ్, వడ్డేపల్లి దశరథ సాగర్, మురళి చారి, దశరథ్ రజక, కైరంకొండ నర్సింగ్ రావు,కేశవ్ గంగపుత్ర గుండు వెంకటేశ్వర్లు,పిప్పరి లింబాద్రి అలాగే నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## శిశు గృహ, సఖి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 09:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీచంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శుక్రవారం స్థానిక శిశు గృహం, సఖి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. శిశు గృహంలో ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి బాగోగులు, భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని , క్రమశిక్షణ పాటించాలని సూచించారు. విద్యార్థులు మంచి చదువులు చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయసంబంధిత అంశాల్లో ఉచిత న్యాయ సహాయం అందించ బడుతుందని తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# తారా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం..:జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు విజయవంతం





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 09 :** తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డికి చెందిన విద్యార్థులు నాలుగు రోజులపాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సులో కనబరిచిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను తారా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి కళా నైపుణ్య శిక్షణా కోర్సులు విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని తెలిపారు. అరుదైన కళారూపాలను కాపాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ కోర్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, సోలాపూర్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ జ్ఞాన ప్రబోధిని, మల్లికార్జున హైస్కూల్, రాకంబాయి హత్తురే జూనియర్ కళాశాల, సోలాపూర్ వారి సంయుక్త సహకారంతో 25 గంటల తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ కోర్సును బోధించేందుకు సోలాపూర్‌కు చెందిన రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ మల్లికార్జున బిరాజ్‌దార్ కళాశాలకు వచ్చి, ఇక్కడే బస చేసి ప్రతిరోజు ఆరు గంటల చొప్పున శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు తంజావూరు పెయింటింగ్‌కు సంబంధించిన కనీస నైపుణ్యాలను నేర్పించారని తెలిపారు. పెయింటింగ్ అన్నది మానసిక సౌందర్యానికి, సృజనాత్మకతకు ప్రతీక అని, ఈ కోర్సులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యాలు సాధించడాన్ని కలెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. కోర్సును సమర్థవంతంగా బోధించిన మల్లికార్జున బిరాజ్‌దార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉపాధి కల్పించే వృత్తి నైపుణ్య కోర్సుల ద్వారా విద్యార్థులు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం లభిస్తుందని, ఇతరులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యను ప్రోత్సహించే దిశగా తారా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసిందని, ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం పూర్తి సహకారం అందించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల ,జగదీశ్వర్, అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు జ్ఞాన ప్రబోధిని,సంస్థకు చెందిన మురళి, రిసోర్స్ పర్సన్ మల్లికార్జున బిరాజ్‌దార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నచికేతన్ తపోవన్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు...

### ముగ్గుల ముచ్చట్లు...





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్‌లోని, నచికేతన్ తపోవన్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నం టాయి. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో తీర్చిదిద్ది తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతు ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ నేపథ్యనికి తగ్గట్టుగా పాఠశాల అంతటా మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అందరూ కలిసి సంప్రదాయ రీతిలో పొంగలి వండి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్



**నల్గొండ- ప్రభాత సూర్య :** ట్రస్మా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ ,స్థానిక చర్లపల్లి లోని విపస్య హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించడం జరిగింది. ఈరోజు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు బండారు ప్రసాద్ , ట్రస్మా స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్ కో కన్వీనర్ ముక్కామల రామ్మోహన్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధాన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, మరియు విద్యార్థులకు వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడానికి, మానసిక ఉల్లాసం పెంచడం కోసం, ఆటల వల్ల విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించడం కోసం ఇలాంటి గేమ్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల కోసం ఎన్నో చేపడతామని తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల మధ్య ఐక్యత, విద్యార్థులలో సృజనాత్మకత మరియు వారి నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ప్రైవేటు పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ట్రస్మా పక్షన ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల వ్యవహర్తలు యన్ .రమేష్ రెడ్డి , అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, ఫయాజ్ , యాదయ్య , చర్లపల్లి గణేష్ , నాగేందర్ జానయ్య , మనోజ్ , కళ్యాణ్, బిజు జోసెఫ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

### పోషక ఆహారంపై తల్లిదండ్రులకు అవగాహన...

### కొయ్యలగూడెం సర్పంచ్ కరివికొండ స్వప్న అశోక్

చౌటుప్పల్.జనవరి 9. ప్రభాత సూర్య : చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1లో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కరివికొండ స్వప్న అశోక్ పాల్గొని పోషణ పక్షంలో భాగంగా చిన్నారులకు సాంప్రదాయబద్ధంగా సామూహిక అన్న ప్రాసన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు నెలల లోపు వయసు కలిగిన చిన్నారులకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల వయసు దాటిన వారికి అదనపు ఆహారం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు జే సులోచన, అంగన్వాడి ఆయా జే రాజేశ్వరి, గుర్రం రమ్య,జెల్లా శ్రీ లక్ష్మమ్మ, జెల్లా స్వరూప, కరివికొండ వర్షిత,ఈ.మీన, బద్దం శిరీష, కీర్తన, అశ్విని, లాస్య, సత్తమ్మ,దుర్గ భవాని,ఎం నవనీత, కారంపూడి రమ్య, ఇప్ప అక్షర,జెల్లా కళ్యాణి, ఆశ వర్కర్లు స్వరూప రాణి, రుద్ర,రమ్య, జ్యోతి, అనుష పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనంలో సాధారణ ప్రసవం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 09 :** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లాల్ సింగ్ నాయక్ తాండాలో రామావత్ బిందు (24) ఈ రోజు ఉదయం 9:30గంటలకు పురిటి నొప్పులతో బాధ పడుతున్న సమయంలో రామావత్ బిందు భర్త సునీల్ 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా అప్రమత్తం అయిన పుల్కల్ అంబులెన్సు సిబ్బంది వేగంగా వారి ఇంటికి చేరుకొని పురిటి నొప్పులతో బాధ పడుతున్న మహిళను 108వాహనం లోకి తీసుకొని పుల్కల్ ప్రాథమిక ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువ కావడం తో అక్కడే ఉన్న ఈఎంటి అనుదీప్ పైలెట్ నర్సప్ప సహాయం తో మార్గం మధ్యలోనే ఆమహిళ ప్రసవించగా పండంటి మగ బిడ్డకు జన్మ నివ్వడం జరిగింది. అనంతరం ఆ మహిళను పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్షమంగా తరలించడం జరిగింది తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు ఈఎంటి అనుదీప్ తెలిపారు. సరైన సమయం లో స్పందించిన అంబులెన్సు సిబ్బంది ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## ట్రస్మా 2026 వాలీబాల్, శాస్త్ర హై స్కూల్ ఛాంపియన్

**నల్గొండ - ప్రభాత సూర్య :** ట్రస్మా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ స్థానిక చర్లపల్లి లోని విపస్య హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది . శుక్రవారం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు బండారు ప్రసాద్ ట్రస్ట్ మా స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్ కో కన్వీనర్ కో ముక్కామల రామ్మోహన్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఆర్టీసీ కాలనీ లో గల శాస్త్ర హై స్కూల్ కు వాలీబాల్ లో ఛాంపియన్గా గెలిచారు. ఈ సందర్భంగా వారికి మెమొంటోస్ బండారు బండారు ప్రసాద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ పిటి సార్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఘనంగా విష్ణు హైస్కూల్ 22 వ వార్షికోత్సవ వేడుకలు






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 09:** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని విష్ణు హైస్కూల్ 22వ వార్షికోత్సవం చాల ఘనంగా విష్ణు హైస్కూల్ ఆవరణలో గౌరవ అతిథులతో ప్రారంభమైనది . ఈ విష్ణు హైస్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఎస్. మహేందర్ హాజరైనారు. మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో పచ్చని ఆహ్లాదకర గ్రీన్ వాతావరణంలో సువిశాల ప్రాంగణంలో చదువుకోటం ఎంతో ఆనందదాయకమని అటువంటి వాతావరణం కలిగిన విష్ణు హైస్కూల్ మీ భవిషత్తుకు బాటలు వేస్తాయని చెప్పారు. విద్యార్థులు మంచి ప్రవర్తన, నూతన అంశాలు నేర్చుకోవాలనే కోరిక పట్టుదల ఉన్నప్పుడు మంచి ఉద్యోగ అవకాశలు వస్తాయని తెలిపారు. మొబైల్ ఫోన్స్ కు దూరంగా సోషమీడియా లో పాల్గొనకుండా పుస్తకపఠనంలో ఆసక్తిని పెంపొందిచోకోవాలని మీ అమ్మానాన్నల కళలు సాకారం చేయాలని చెప్పారు. మంచిగా చదువుకుంటే మాలాంటి ఉన్నతమైన ఆఫీసర్స్ గా దేశానికి సేవ చేసే అవకాశం కేవలం చదువుకు మాత్రమే ఉన్నదని తెలిపారు. నేటి బావి పౌరులుగా, దేశానికీ మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చే



బాధ్యత నేటి విద్యార్థులపై ఉన్నదని అన్నారు. చదువు వలన కలిగే లాభాలు ఉదాహరణలతో విద్యార్థిని విద్యార్థులకు దిశానిర్దేశం వారిలో మంచి నూతన ప్రేరణ కల్పించారు. విద్యార్థులు సైబర్ నేరాలకు , డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు చెప్పారు.ఈ కార్యక్రమంలో "అతిధిగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ సెక్రటరీ సాయి సుమంత్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో నైతిక విలువలు కలిగివుండాలని తెలిపారు. విద్యపై ప్రఖ్యాత గ్రీక్ తత్వవేత్త అరిస్టాటిల్ చెప్పిన మంచి మాటలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నేటి సమాజంలో చదువుతో పాటు మంచి గౌరవమర్యాదలు పొందేది ఒక్క చదువు మాత్రమే అని చెప్పారుఈ కార్యక్రమంలో విష్ణు హైస్కూల్ ప్రిన్సిపాల్ పి నాగజ్యోతి విష్ణు హైస్కూల్ యొక్క వార్షిక నివేదిక హైస్కూల్ యొక్క అభివృద్ధి గురించి తెలియపరిచారు,ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే మాట్లాడుతూ శ్రీవిషు విద్యాసంస్థల అధిపతి చైర్మన్ కె వి విష్ణురాజు దూరదృష్టి ఆలోచన విధానాలతో దిశానిర్దేశం తో మంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు.ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్, డా.లక్ష్మ ప్రసాద్ , ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే అన్ని విభాగాల హెచ్ఓడిలు, డీన్స్ , విష్ణు హైస్కూల్ టీచర్లు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పిల్లల తల్లితండ్రులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు. పిల్లల ఆటలపాటలతో, డాన్స్ లతో , భరతనాట్యం, కూచిపూడి, మోడరన్ డాన్స్ లతో డీజే పాటలతో స్టేజ్ మారుమోగింది.. అనంతరం విందుభోజనాలతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజర్ బాపిరాజు , సురేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే నో హెల్మెట్... నో పెట్రోల్...







### చౌటుప్పల్లో ప్రయోగాత్మకంగా అమలు...

### చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్

**చౌటుప్పల్.జనవరి 09. ప్రభాత సూర్య::** రోడ్డు ప్రమాదాలు తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ పోలీసులు నో హెల్మెట్-నో పెట్రోల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం చౌటుప్పల్ మండల,పుర పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ పెట్టుకోకుండా వచ్చిన వారికి పెట్రోల్ సరఫరా చేయరాదని సిఐ జి మన్మధకుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బైక్ నడిపే వారికి హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ,అవగాహన కార్యక్రమాలు సిఐ మన్మధ కుమార్ కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మన్మధకుమార్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ లేకుండా వచ్చే వారికి పెట్రోల్ పోయవద్దని బంకు సిబ్బందికి ఆయన సూచించారు. పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెచ్చే వాహనదారులపైనే కాకుండా హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోసిన సిబ్బందిపై కూడా సీసీ కెమెరాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ వాటిని అరికట్టేందుకే ఈ నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్ రెడ్డి,ఎస్ఐ అజయ్ భార్గవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు



### దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్న ఘనులు

### పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు

హైదరాబాద్: కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ అబద్ధాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం నిలదీశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీగజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని తాజ్ కృష్ణా హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌లో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించుకున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు. ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.




# నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు

## అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి

ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం.

# మన శంకరవరప్రసాద్

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం జరగనుంది.




# రజనీతో కమల్ మూవీ డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.



# చైతన్యరావు దిల్ దియా మూవీ పోస్టర్ విడుదల

కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.






# విజచ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో

## గాంధీ టాక్స్ ..మూకీ డ్రామా

భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్ధార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.